811) పాడి

**********************************************************************************************



**********************************************************************************************

ప॥ రామ దశరథరామ నిజ సత్య- । కామా నమో నమో కాకుత్థ్సరామ ॥

చ॥ కరుణానిధి రామ కౌసల్యానందన రామ । పరమ పురుష సీతాపతిరామ ।
శరధి బంధన రామ సవన రక్షక రామ । గురుతర రవివంశ కోదండ రామ ॥

చ॥ దనుజహరణ రామ దశరథసుత రామ । వినుతామర స్తోత్ర విజయరామ ।
మనుజావతార రామ మహనీయ గుణరామ । అనిలజప్రియ రామ అయోధ్యరామ ॥

చ॥ సులలితయశ రామ సుగ్రీవ వరద రామ । కలుష రావణ భయంకర రామ ।
విలసిత రఘురామ వేదగోచర రామ । కలిత ప్రతాప శ్రీవేంకటగిరి రామ ॥